కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : గురువారం, 18 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 104, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అమిత్‌షాతో చంద్రబాబు చర్చలు

### ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన



**న్యూఢిల్లీ జూలై 17(నిఘా న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాత్రి కేంద్ర హెూమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉదయం సీఎం అధికారిక నివాసం(1, జన్‌పథ్)లో పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు మిగతా2లో..

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. 12మంది మావోయిస్టుల మృతి

02



## చక్రం తిప్పాల్సిన చంద్రుడు...

# చక్కర్లు కొడుతుండు

### ప్రజల మనోభావాలతో బీజేపీ ఆటలు ఆడుకుంటుంది



- విభజన సమస్యలపై పట్టుబట్టక పోవడం శోచనీయం
- ఢిల్లీ పెద్దలకు జీ హుజూర్ అంటూ సలాంలు కొడుతుండు
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదని కేంద్రంతో చెప్పించండి
- పోలవరం ప్రాజెక్ట్‌కు కేంద్ర నిధులపై స్పష్టత ఏదీ
- రాజధాని నిర్మాణానికి కేంద్ర సాయం ఎంత
- చంద్రబాబుపై షర్మిల విమర్శలు

**అమరావతి జూలై 17(నిఘా న్యూస్):** అయిననూ పోయి రావలె హస్తినకు అన్నట్లుంది ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో పెద్దన్న పాత్రగా, ఢిల్లీలో చక్రం తిప్పాల్సిన తమరు, ఢిల్లీ చుట్టూ ఎందుకు చక్కర్లు కొడుతున్నట్లు అని ప్రశ్నించారు. ముక్కుపిండి విభజన సమస్యలపై పట్టుబట్టాల్సింది పోయి, బీజేపీ పెద్దలకు జీ హుజూర్ అంటూ సలాంలు ఎందుకు కొడుతున్నారని నిలదీశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడి నెల రోజులు దాటినా మోడీతో గానీ ,ఇతర మంత్రులతో గానీ ఒక్క హామీరీ వరీద ఎందుకు ప్రకటన చేయించ లేక పోయారని ఏపీసీసీ చీఫ్ అడిగారు. గెలిచిన రోజు నుంచి నాలుగుసార్లు ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్ర ప్రయోజనాలపై ఒక్క ప్రకటన అయినా వచ్చిందా అని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు అని కేంద్ర పెద్దలతో చెప్పించ గలిగారా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్‌కి నిధులపై స్పష్టత మిగతా2లో..





## రాహుల్ హామీ ఇస్తే...

# అమలు గ్యారంటీ

- రైతు రుణ మాఫీపై సంబరాలు నిర్వహించాలి
- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్



**హైదరాబాద్ జూలై 17(నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మిగతా2లో..

## నిమ్స్‌లో నారాయణ మూర్తికి చికిత్స



**హైదరాబాద్ జూలై 17 (నిఘా న్యూస్):** దర్శక నటుడు, నిర్మాత ఆర్. నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ప్రసాద్ ల్యాబ్స్ లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్‌మీట్‌కు హాజరయ్యారు. ఆ ప్రెస్ విరీట్‌లో నారాయణమూర్తి మిగతా2లో..

## నాలుగు నెలల్లో... నైనీ బ్లాక్‌లో

# ఉత్పత్తి ప్రారంభించాలి

### ఇంధన శాఖ కార్యదర్శి, సింగరేణి సంస్థ సీఎండీ ఇతర అధికారులతో సమీక్ష

### అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశాలు

**హైదరాబాద్ జూలై 17(నిఘా న్యూస్):** సింగరేణి సంస్థకు ఒడిశాలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. నాలుగు నెలల్లో గని నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో ఇంధన శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నైనీ బొగ్గు బ్లాక్‌పై చర్చించారు. సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్ఠను పెంచేలా మిగతా2లో..



## రాష్ట్రంలోని రోడ్లపై

# కేంద్రమంత్రి గడ్కరీ సమీక్ష

### అమరావతిని ఏపీలోని ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాలతో అనుసంధానించే పలు రహదారులకు కేంద్రం ఆమోదం

**తిరుపతి జూలై 17(నిఘా న్యూస్):** రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం లభించింది. ఏపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే తదితరులు ఆయనకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు వీఐపీ లాంజ్‌లో ఆంధ్రప్రదేశ్ జాతీయ రహదారులు, హైవే ప్రాజెక్టులు, రాష్ట్ర రహదారుల పరిస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సవిరీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజధాని అమరావతిని ఏపీలోని ఇతర ప్రాంతాలు మిగతా2లో..



## అసెంబ్లీలో ప్రతిపక్షాలు...

## పారిపోకుండా నిర్మాణాత్మక

# చర్చకు రావాలి

- సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి
- కేంద్ర మంత్రులను కలిసిన రాష్ట్ర మంత్రి
- ఢిల్లీలో బిజెపి మంత్రి సత్యకుమార్



**న్యూఢిల్లీ, జూలై 17(నిఘా న్యూస్):** వైసీపీ అరాచక పాలన కారణంగా రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబడిరదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టామని మిగతా2లో..

## 2025 డిసెంబర్ నాటికి...

# ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి



### ప్రాజెక్టులపై అధికారులతో ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్ జూలై 17(నిఘా న్యూస్):** రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటిపారుదల శాఖ రూట్ మ్యాప్ తయారు చేశామని ఆ శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మిగతా2లో..

# ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

### మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది

**బెంగళూరు జూలై 17(నిఘా న్యూస్):** కృష్ణానది పరివాహకగా ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ నిండుకుండలా మిగతా2లో..



## సింగరేణి ప్రమాదంలో

# ఇద్దరి మృతి



**పెద్దపల్లి జూలై 17 (నిఘా న్యూస్)** పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి ఓపెన్ కాస్ట్2లో మట్టిపెళ్లలు కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. పైప్లాన్ లీకేజీని ఆపేందుకు వెళ్లిన నలుగురిపై మట్టి పెళ్లలు కూలాయి. ఆ మట్టిలో కూరుకు పోయిన ఇద్దరు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. మృతులను ఫిట్టర్ ఉప్పు వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూరీర్ విద్యాసాగర్ గా గుర్తించారు.

## వీధి కుక్కల దాడిలో

# బాలుడి మృతి

### ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం రేవంత్

### జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



**హైదరాబాద్ జూలై 17(నిఘా న్యూస్):** హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. జిహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల దాడిలో మరో బాలుడు బలియ్యాడు. మంగళవారం సాయంత్రం రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి పీక్కుతిన్నాయి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో మిగతా2లో..

# రాహుల్ హామీ ఇస్తే... అమలు గ్యారంటీ

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్



వీరిడియాకి పలు కీలక విషయాలు వెల్లడిరచారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ వీరిడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హావిరీ కాదని, ఇది రాహుల్ గాంధీ హావిరీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆల్మట్టి గేట్లు ఎత్తివేత



(మొదటిపేజీ తరువాయి)

తలపిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 129టిఎంసీలు కాగా.. ఇప్పటికే 100 టీఎంసీలకు చేరుకుంది. రాగల నాలుగు రోజల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచడంతో అధికారులు ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ తెలుగు రాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి భారీగా వరద చేరుకుంటోంది. నారాయణపూర్ ప్రాజెక్టులో కూడా 37టీఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్ధానికి గాను 28టిఎంసీల నీరు నిలువ ఉంది.దీంతో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశ్కెలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరో వైపు కేరళలో భారీ వర్షాలు కురుస్తుండటంతో భారత వాతావరణ శాఖ బుధవారం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, ఆస్తి నష్టం, రోడ్లపై నీరు నిలిచిపోవడం, అనేక ఎకరాల్లో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి. కేంద్ర జల సంఘం (అచిఅ) దక్షిణాది రాష్ట్రం లోని వివిధ నదుల మట్టాలు ప్రమాదకరమైన స్థాయికి చేరాయని హెచ్చరిక జారీ చేసింది. కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, మలప్పురం, కోజికోడ్, వా యనాడ్, కన్నూర్ , కాసర్‌గోడ్ జిల్లాల్లో ఐఎండి ఆరెంజ్ అలర్ట్‌లు ప్రకటించింది. రాష్ట్రంలోని మిగిలిన ఆరు జిల్లాల్లో కూడా ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

## వీధి కుక్కల దాడిలో బాలుడి మృతి

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబంతోపాటు కాలనీలో విషాదం నెలకొంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయని అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించు కోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వీధికుక్కలు రెచ్చిపోతున్నాయని మండిపడుతున్నారు.

హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న ట్కెంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణ రహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేక పోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకు పోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశువైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు. ఇలాంటి ఘటనల్లో ఇతర రాష్ట్రాల్లో ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధానాలు అవలంబించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని సిఎం తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు చికిత్స మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జగిత్యాలలో కూడా ఇలాంటి దుర్ఘటన జరిగింది. బీర్పూర్ మండలం మంగెలలో ఇంటి బయట ఆడుకుంటున్న దేవేందర్ అనే ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. తీవ్రంగా గాయపరిచింది. వెంటనే కుటుంబసభ్యులు దేవందర్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఓ చిన్నారిని చూసి కుక్క పరుగెత్తుకొని వచ్చింది. అయితే ఆ చిన్నారి వేరే వైపునకు పరుగెత్తింది. ఇంతలో ఓ బండిపై ఉన్న దేవందర్ కిందికి దిగి వెళ్లిపోసాగాడు. అంతే అక్కడే ఉన్న కుక్క దేవందర్‌పై అటాక్ చేసింది.

## నిమ్స్‌లో నారాయణ మూర్తికి చికిత్స



(మొదటిపేజీ తరువాయి)

ఏమీ మాట్లాడలేక పోయారు. తనకు చాలా నీరసంగా ఉందని, కళ్లు తిరుగుతున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి రెండు నెలల క్రితమే గుండెకు బ్కెపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బ్కెపాస్ సర్జరీ చేశారు. అప్పటి నుంచి గతంతో పోల్చితే కాస్త మెత్తగానే ఉంటున్నారు.

## నాలుగు నెలల్లో... నైనీ బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభించాలి

(మొదటిపేజీ తరువాయి)

మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కోరారు. ఒడిశా రాష్ట్ర అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని సింగరేణి సంస్థను ఆదేశించారు. న్కెనీ బ్లాక్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి. వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. హైటెన్షన్ విద్యుత్తు ల్కెన్‌ను వెంటనే నిర్మించే విధంగా ఒడిశా విద్యుత్ శాఖతో సంప్రదిస్తూ ముందుకు సాగాలి. పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్‌పీడీఏసీ వీరీటింగ్‌ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలి. 2015లో సింగరేణికి న్కెనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించినప్పటికీ గత ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి సింగరేణిపై ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా నేను స్వయంగా ఒడిశా వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించానని భట్టి విక్రమార్క తెలిపారు. సమావేశంలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

## రాష్ట్రంలోని రోడ్లపై కేంద్రమంత్రి గడ్కరీ సమీక్ష



(మొదటిపేజీ తరువాయి)

పక్క రాష్ట్రాలతో అనుసంధానించే పలు రహదారుల ప్రాజెక్టులకు ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. 189 కి.వీరీ. పొడవైన అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు సహా కీలక ప్రాజెక్టులపై రాష్ట్ర మంత్రి జనార్దన్ రెడ్డి, అధికారులతో కేంద్ర మంత్రి మాట్లాడినట్లు సమాచారం. అలాగే విజయవాడ తూర్పు బ్కెపాస్ రోడ్డు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమనూరు వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటు సహా రాష్ట్రంలోని రోడ్లు, రహదారుల పరిస్థితిపై కేంద్ర మంత్రి అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. సవిరీక్ష అనంతరం మదనపల్లెలో సత్సంగ్ ఫౌండేషన్‌కు నితిన్ గడ్కరీ హెలికాప్టర్‌లో బయలుదేరారు. రాత్రి తిరుమల చేరుకుని, గురువారం ఉదయం ప్రాతఃకాల సమయంలో స్వామివారిని ఆయన దర్శించుకోనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన తిరుగు ప్రయాణం చేయనున్నారు.

# అమిత్‌షాతో చంద్రబాబు చర్చలు

(మొదటిపేజీ తరువాయి)





చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడిరచారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని చంద్రబాబు తెలిపారు. 2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పి, అస్థిరమైన అప్పులను వివరిస్తూ విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలను అమిత్ షాకు వివరించానని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏపీలో ఎన్డీఏకు అనుకూలంగా తీర్పునిచ్చారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెడతాయని చంద్రబాబు ట్వీట్ చేశారు. పర్యటనలో సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కే. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని చిన్ని తదితరులు ఉన్నారు. కాగా జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు. అయితే చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం కలుస్తారంటూ వార్తలు వచ్చాయి. నిర్మలతో భేటీ ఏవీరీ లేదని అధికారులు వెల్లడిరచారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన కేవలం కొన్ని గంటలు మాత్రమే సాగింది.

# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. 12మంది మావోయిస్టుల మృతి

**గడ్చిరోలి జూలై 17 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు.

ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు



సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా ఇప్పటి వరకు 12మంది మృత దేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఏకే-47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృత దేహాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఈ కాల్పుల్లో ఒక జవాన్‌కు బుల్లెట్ గాయాలు కాగా చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు.

# 2025 డిసెంబర్ నాటికి... ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హావిరీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడిరచారు. పాలమూరు, రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టల పురోగతితోపాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై జలసౌధలో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సవిరీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జతోపాటు పలువురు అధికారులు సవిరీక్షలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీరిడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు%-%, రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్, ఆర్ బి ఎల్ ఐ యస్, జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిరడి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి, నె÷%-%టటెంపాడు, భీమా, కల్వకుర్తి ఎల్ ఐ సి పాజెక్టులు. గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్, పాలెం వాగు, మత్తడి వాగు, యస్.ఆర్ యస్.పి ఫేస్2, చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు, యస్.వై.పి, జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సవిరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,



లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు రూ.8వేల కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బ్జడెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ.28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే రూ.18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సవిరీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి, ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.

ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నెల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో సీతారాం ప్రాజెక్ట్ ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## చక్రం తిప్పాల్సిన చంద్రుడు... చక్కర్లు కొడుతుండు




(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారా రాజధాని నిర్మాణం పై కేంద్రం ఇచ్చే సహాయం ఏంటో చెప్పగలిగారా ఒడ్డు దాటేదాకా ఓడ మల్లన్న దాటక బోడి మల్లన్న ఇదే బీజేపీ సిద్ధాంతం. బాబు ఇప్పటికైనా కళ్లు తెరవడం మంచింది. మరోసారి రాష్ట్ర ప్రజల మనోభావాలతో బీజేపీ ఆటలు అడుకుంటుందని గుర్తిస్తే మంచిదని అంటూ వైఎస్ షర్మిల హితవు పలికారు. కాగా మరోసారి హస్తినకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు కేంద్రమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి కేంద్రమంత్రికి వివరించారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షాలు... పారిపోకుండా నిర్మాణాత్మక చర్చకు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వైకాపా నేతలు అధికారం కోల్పోయి రెండు నెలలు కూడా కాకముందే మైండ్ గేమ్ ఆడుతూ రాజకీయ విమర్శలు చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వ్యవహరిస్తున్నారు. జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంత్రి సత్యకుమార్ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ ను సత్యకుమార్ బుధవారం కలిశారు. ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నామని వివరించారు. జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులుంటాయని చెప్పారు. ఏపీలో మార్పులు ఉంటాయా లేదా అన్నది తాను చెప్పలేనని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించానని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. 11 టీచింగ్ మెడికల్ కాలేజీలు ఉంటే, 6 కాలేజీల్లో మాత్రమే కేటలాగ్స్ ఉన్నాయన్నారు. మిగతా 5 కాలేజీలకు కేటలాగ్స్ మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. ఔంఊఓ నుంచి నిధులు మంజూరు చేసే ప్రొవిజన్ లేదన్నారు. అయితే రూ. 300 కోట్లు మంజూరు చేయాలని కోరానని అన్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాత జిల్లాల లెక్కన మంజూరు చేశారని తెలిపారు. కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం మంజూరు చేయాలి. గ్రావిరీణ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సహకారం అందించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000



కోట్లు అందించాలి. అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడిరది. రాష్ట్రంలో గత 45 రోజులుగా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించా. ఉచిత ఇసుక, సామాజిక భద్రత స్కీమ్స్ తదితర పథకాల గురించి చెప్పాను. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. భారత్ పెట్రో రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హావిరీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని స్మశానం చేయడం కోసం పనిచేసింది. రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ రివైజ్ చేసి పంపించమంటే ఇంతవరకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. ఖాళీ ఖజానా ఉంది కాబట్టి తప్పని పరిస్థితుల్లోనే అప్పు చేయాల్సి వస్తోంది' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో,ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ చైర్మన్ గా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు లంకల సంగారెడ్డి,టీంకు రెడ్డి, నాగులపల్లి నరేందర్, బబ్లు, తదితరులు.

*-రాజేంద్రనగర్, జులై 17 (నిఘా న్యూస్):*

## యోగాలో సుజాత ప్రతిభ



**శ్రీకాళహస్తి, జూలై 17 (నిఘా న్యూస్):** కర్నాటక స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు నందు యోగ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీన జరిగిన ఇంటర్ స్టేట్ యోగా పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన ఆయిలం సుజాత తన ప్రతిభను కనబరిచి ఈ పోటీలో మొదటి స్థానం సాధించారు. శ్రీ కాళహస్తి లోని జయరాం రావు వీధిలో శ్రీ శివ సాయి యోగా సెంటర్ నందు గురువు ఆయిలం సుజాత ఎంతో మందికి శిక్షణ అందిస్తున్నారు. ఈ పోటీల్లో శ్రీ శివ సాయి యోగా సెంటర్ నందు శిక్షణ పొందిన సోహిత రెండవ స్థానం, నవనీత్ మూడవ స్థానం సాధించారు.

## నీతి ఆయోగ్ ఆహ్వానితులుగా కేంద్ర మంత్రి



**శ్రీకాకుళం/ఢిల్లీ, జూలై 17 (నిఘా న్యూస్):** నీతి ఆయోగ్ ప్రత్యేక ఆహ్వానితునిగా పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నియమితుల య్యారు. కేంద్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడిన నేపథ్యంలో నీతి ఆయోగ్ కూర్పును సవరించారు. ఎక్స్అఫీషియో సభ్యుల జాబితాలో కొత్త వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను చేర్చారు. ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో కొత్త మంత్రులు జేపీ నడ్డా (వైద్య ఆరోగ్యం), కింజరాపు రామ్మోహన్‌నాయుడు (పౌరవిమానయానం), హెచ్‌డీ కుమారస్వామి (ఉక్కు, భారీ పరిశ్రమలు), జితన్‌రాం మాంఝీ (ఎంఎస్‌ఎంఈ), రాజీవ్ రంజన్ సింగ్ (పంచాయతీరాజ్, పశు సంవర్ధకం), జూయెల్ ఓరం (గిరిజన వ్యవహారాలు), అన్నపూర్ణాదేవి (మహిళా, శిశుసంక్షేమం), చిరాగ్ పాస్వాన్ (ఆహారశుద్ధి పరిశ్రమలు)ను చేర్చారు.నీతి ఆయోగ్ ప్రత్యేక ఆహ్వానితునిగా శ్రీకాకుళం ఎంపి, కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడును నియమించడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిపారు. స్వామివారి కల్యాణ మండపంలో 24 గంటల పాటు అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సంధర్భంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## ఎంబీసీ చైర్మన్ వడ్డెర్లకి ఇవ్వడం సంతోషకరం

**ఎంబిసి చైర్మన్ ను సన్మానించిన వడ్డెర సంఘం నేతలు**



**పెబ్బేరు, జూలై 17 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా జరుపటి జైపాల్‌ని నియమించినందుకు వనపర్తి జిల్లా వడ్డెర సంఘం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం డిఎస్ఎస్ భవన్ మాసబ్ ట్యాంక్ దగ్గర హైదరాబాదులో జయపాల్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ ఆధ్వర్యంలో జైపాల్ కి సన్మానం చేశారు.ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన వడ్డెర్ల తలరాతలు మారలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం వడ్డెరలను పట్టించుకోకపోగా, అభివృద్ధికి ఆమడ దూరం పెట్టింది. రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత వడ్డెరలను గుర్తించి వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడంతో పాటు ఇవ్వడం చాలా సంతోషమని ఉదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పీట్ల కథాలు, జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, జిల్లా నాయకులు వడ్డె బలరాం, మల్లేష్, శివ, యాదయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

- రైతులకు ఖాయంగా రుణమాఫీ జరుగుతుంది
- హాజరైన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, జూలై 17 (నిఘా న్యూస్):** అన్నదాతల శ్రేయస్సు, అభివృద్ధే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్ లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు.

# చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్..

**నలుగురు నిందితులను రిమాండ్ కు పంపిన పోలీసులు**



**చంద్రగిరి, జూలై 17 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో బుధవారం చంద్రగిరి ఇంచార్జ్ డి.ఎస్.పి యు.నరసింగప్ప మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రగిరి ఇంచార్జ్ డిఎస్.పి యు.నరసింగప్ప మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పాకాల సిఐ ఎ.శ్రీరాముడు ఆధ్వర్యంలో పాకాల ఎస్ఐలు పి.మహేష్ బాబు,ఆర్.లోకేష్ కుమార్ సిబ్బంది కలిసి నేంద్రకుంట అండర్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పెనుమూరు వైపు నుండి రెండు ద్విచక్ర వాహనాలలో నలుగురు వ్యక్తులు వస్తుండడంతో పోలీసులను చూసి తప్పించుకొనుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని విచారించారు. ఈ నలుగురు వ్యక్తులు చెడు వ్యసనాలకు అలవాటు పడి ఒంటరిగా ఉన్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్ చేసే వాళ్ళని, తాలాలు వేసిన ఇళ్లలో దొంగతనం, రోడ్డు పై ఉంచిన ఖాళీ గ్యాస్ సిలిండర్లు, బ్యాటరీలు, దొంగలించి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారిని పేర్కొన్నారు. నేంద్రగుంట బస్టాప్ వద్ద ఒంటరిగా ఉన్న మహిళ మెడలో 30 గ్రాముల బంగారు బంగారు చైను, పెనుమూరు లోని ఇంటిలో ఒక జత బుట్ట కమ్మలు,బొట్టు బిళ్ళలు దొంగలించారు. అని పేర్కొన్నారు.పూతలపట్టు పరిధిలోని వీరగుట్టపల్లి గ్రామంలో ఒక బంగారు గొలుసు దొంగలించారని, అలాగే కామాలూరు దగ్గర వృద్ధ మహిళ మెడలో చైన్ దొంగలించినట్టు అంగీకరించారని తెలిపారు. వీరి వద్దనున్న యమహా,క్రక్స్,నలుపు రంగు పల్సర్ వాహనాలు సీజ్ చేసి వారిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.కేసు చేదనలో కృషి చేసిన ఎస్.ఐ.లను, ఏ.ఎస్.ఐ,హెడ్ కానిస్టేబుల్, క్రైమ్ టీమ్ లను జిల్లా ఎస్పీ అభినందించారని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, జూలై 17 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ సబ్ స్టేషన్ నిర్వహణ కొత్త ఫీడర్ పనుల కారణంగా గురువారం 11కెవి ఉప్పల్ హిల్స్ ఫీడర్‌లో విద్యుత్తు ఆపి వేయబడుతుంది. 11కెవి చెన్నా రెడ్డి తోట ఫీడర్ 11కెవి ఆర్ టి సి డిపో ఫీడర్ 33/11కెవి పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ నుండి శంకర్ నగర్ ఫీడర్, ఉప్పల్ హిల్స్ ఫీడర్ కారణంగా గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు కూర్మ నగర్, ఉప్పల్ హిల్స్, శివ సాయి నగర్, తాజ్‌మహల్ కాలనీ, బాలాజీ టౌన్‌షిప్, గాయత్రి నగర్ ఫేజ్-2, 11కెవి చెన్నా రెడ్డి తోట ఫీడర్ కారణంగా గురువారం ఉదయం 11 గంటలు నుండి 12 వరకు ప్రభావిత ప్రాంతాలు చెన్నారెడ్డి తోట కాలనీ, రామ్ చందర్ సింగ్ కాలనీ,మానస నగర్,హరి హర సౌఖ్య, మల్లికార్జున నగర్ వరకు, 11కెవి ఆర్ టి సి డిపో ఫీడర్ వలన గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు :తాజమహల్ కాలనీ, శ్రీ హరి హర ఎస్టేట్స్, శ్రీరామ నగర్ కాలనీ, ఆర్ టి సి డిపో, ఆర్ టి సి వర్క్‌షాప్, న్యూ సాయి నగర్, సాయి నగర్, అన్నపూర్ణ కాలనీ, కెనరా నగర్, వరకు 11కెవి శంకర్ నగర్ ఫీడర్ కారణంగా ప్రభావిత ప్రాంతాలు 12 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు, శంకర్ నగర్, శ్రీ రామ ఆర్ టి సి కాలనీ, గణేష్ నగర్, విష్ణుపురి ఎన్‌క్లేవ్, శ్రీ పాద ఎన్‌క్లేవ్, బండి సత్తయ్య కాలనీ, పార్వతి నగర్, రామకృష్ణ నగర్ మొదలగు కాలనీలలో విద్యుత్ కి అంతరాయం ఉంటుందని. ఏఈ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో ఏడాదిన్నర బాలుడి మృతి

- బాలుడి మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి
- జవహర్ నగర్ ప్రజాసమస్యల సాధన కమిటి, ప్రజాసంఘాలు
- బాధిత కుటుంబానికి 20 లక్షల ఏక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్



**జవహర్ నగర్, జూలై 17 (నిఘా న్యూస్):** ఏడాదిన్నర విహాన్ అనే పసిబాలుడిపై మంగళవారం సాయంత్రం వీధి కుక్కలు దాడి చేశాయి. నోట కరుచుకొని సుమారు వెయ్యి గజాల వరకు ఈడ్చికెళ్ళి, తలపై వెంట్రుకలతో సహ ఊడిపోయి, తలలోని మెదడు బయటపడి చనిపోవడానికి కారణమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు, స్థానిక పాలకవర్గం, అధికారులు నైతిక బాధ్యత వహించాలని జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీలోని అభ్యుదయ రచయిత ఎస్.కె.మీరా, కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఐ.ఎఫ్.టి.యు. (శ్రామిక స్పందన) షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్ తదితరులు పాత్రికేయులకు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. సిద్దపేట జిల్లా, మిరిదొడ్డికి చెందిన భరత్, వెంకటలక్ష్మి అనే దంపతులకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన విహాన్ అనే ఏడాదిన్నర గల మగ సంతానం అని గుర్తుచేశారు. బతుకు తెరువులో బాగంగా మేడ్చల్, కాప్రా పరిధిలో గల జవహర్ మున్సిపల్ కార్పోరేషన్, 28 డివిజన్, ఆదర్శ్ నగర్ కాలనీలో చీకటిపడుతున్న వేళ,ఏడు గంటల ప్రాంతంలో జరిగిందని అన్నారు. ఇంటి గేటు వద్ద వరకు ఆడుకుంటూ వచ్చిన పసి బాలుడిపై సుమారు 10-15 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేసి, పొట్టన పెట్టుకున్న కుక్కలపై మూడు నెలల కిందటనే స్థానిక భస్తీ ప్రజలు మున్సిపల్ కమీషన్ దృష్టికి తీసుకెళ్ళారని గుర్తుచేశారు. ఈ కాలంలో పాదచారులు, వృద్దులు, మహిళలు కుక్కల గాట్లకు బలైయ్యారని గుర్తుచేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేడు ఒక పసికందు ప్రాణాలు పోవడానికి కారణ మయ్యారని ఆగ్రహించారు. అక్కడి చికెన్ షాపుల నుండి వెదజల్లే చెత్త వల్ల అపరిశుభ్రత, దుర్ఘందం, వీధి లైట్లు లాంటి కనీస మౌళిక వసతులు కూడ లేకపోవడం వలన కూడ పసి ప్రాణం పోవడానికి మరోకారణంగా వెల్లడించారు. అంతేగాక వికలాంగుల కాలనీలో చివరగా ఉన్న ఆదర్శ్ నగర్ చాలా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం అవ్వడం వలన కొందరు యువవకులు గుంపులు గుంపులుగా చేరి మధ్యం, గంజాయి సేవించే బ్యాచుల వలన సాయంత్రం ఆరు దాటంగానే ఎవరుకూడ ఇళ్ళ నుండి భయటకు వచ్చేవారు కాదని అన్నారు. అందువల్ల కూడ ఈ పసిబాలుడి ప్రాణం పొయ్యిందని తెలియజేశారు. వెంటనే స్థానిక భస్తీ ప్రజలకు గంజాయి, మధ్యం సేవించ్చేవారి నుండి తగిన భద్రతోపాటు, మౌళిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చ్ఛేపట్టి, సంబందిత బాధిత కుటుంబ సభ్యుల తల్లిదండ్రులకు 20 లక్షల ఆర్థిక నష్టపరిహారం, అంత్యక్రియల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని మీరా, మస్తాన్ బీ, శివబాబు, షేక్ షావలి, మల్లేష్ డిమాండ్ చేశారు.

# పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ

**తరలి వెళ్లిన రామంతపూర్ ముదిరాజ్ సంఘం నేతలు**



**రామంతాపూర్, జూలై 17 (నిఘా న్యూస్):** పండుగ సాయన్న జన్మదిన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా అన్వాడలో జరిగిన సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు తరలివెళ్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన అనునిత్యం పోరాడిన తెలంగాణ రాబిన్ హుడ్, పాలమూరు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, పేద ప్రజల పక్షాన అనునిత్యం పోరాడిన మహా మనిషి అని, ఆకలితో అలమటించే ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకొని వారికి సహాయం చేసే గుణవంతుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు గౌరీ గణేష్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిస్సి క్రియేషన్ ఫ్లెక్సీ షాప్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**



**తూప్రాన్, జూలై 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్ రోడ్ లో నిస్సి క్రియేషన్ డిజిటల్ ఫ్లెక్సీ షాప్ ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకురాలు ఆంక్ష రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కౌన్సిలర్స్ నారాయణ గుప్తా రవీందర్ గుప్తా రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## టియుఎఫ్ జిల్లా కన్వీనర్ గా గరిక సుధాకర్



**రామంతాపూర్, జూలై 17 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి యు ఎఫ్) మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా రామంతాపూర్ కు చెందిన గరిక సుధాకర్ ను రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు నియమించారు. తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్న గరిక సుధాకర్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు భాస్కర్ రావు అనంతలక్ష్మి, తాడూరి గగన్ కుమార్, దొమ్మటి కిరణ్, యాది రెడ్డి, కొండ స్వామి, నరేందర్ గౌడ్, కీర్తి శ్రీనివాసు, ఎరువా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఆటో డ్రైవర్ల ఆగడాలు




**శ్రీకాళహస్తి, జూలై 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయానికి పలు రాష్ట్రాల నుంచి రోజుకి వేలాది మంది భక్తులు వస్తుంటారు పట్టణంలో సూపర్ బజార్ దగ్గర వద్ద ఆటోలు భక్తులు ఒకరికి 50 నుంచి 500 దాకా భక్తుల దగ్గర వసూలు చేసుకుంటున్నారు. కనీసం ఆటో డ్రైవర్లకు లైసెన్స్ యూనిఫామ్ లేకుండా ఆటో నడుపుతున్నారు. పట్టణంలో ఆటోలు వల్ల ట్రాఫిక్ ఎక్కువ ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది ఉంది 18 సంవత్సరాలు నిండకుండా ఆటో నడుపుతున్నారు. స్కూలు పిల్లలు వెళ్లే ఆటోలు ఐదు మంది చిన్నపిల్లలను ఎక్కించుకోవాలి, కానీ ఆటో 20 మంది పిల్లల్ని ఎక్కించుకుంటున్నారు మద్యం తాగి ఆటో నడుపుతున్నారు. శ్రీకాళహస్తి ఆలయం నుంచి రైల్వే స్టేషన్ దాకా చార్జీని రేట్ల పట్టిక ఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు ఆటో వాళ్ళ మీద తనిఖీ నిర్వహించాలని ప్రజలు కోరారు.

## గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కారం



**శ్రీకాళహస్తి, జూలై 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు గ్రామంలో బుధవారం ఏర్పేడు మండలంలో ఇరువర్గాలు తరచూ ఘర్షణ పడుతున్నారు. ఈ వ్యవహారంపై నచ్చనేరు పంచాయతీలో నాగంపల్లి శివాలయం వద్ద ఇరువర్గాలను కూర్చోబెట్టి పెద్దమనుషుల సమక్షంలో వారి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు సీనియర్ నాయకులు నాగేశ్వరరావు మునయ్య బాలకృష్ణారెడ్డి మునిరెడ్డి గుణ యాదవ్ సుబ్రమణ్యం రెడ్డి, పూజారి సుబ్రహ్మణ్యం రెడ్డి కొంగర రవి దొరసామిరెడ్డి చెవిరెడ్డి గోపాల్ రెడ్డి నిరంజన్ బాబు సుబ్రాం రెడ్డి చంద్రారెడ్డి కెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో కేంద్ర మంత్రి పూజలు



**శ్రీకాళహస్తి, జూలై 17 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కేంద్ర మంత్రి ఎస్పి సింగ్ భగేల్ పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు- కేతుపూజ అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్ పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 30 లక్షలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు రెండు రోజులు క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తో పాటు ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష నిర్వహించిన రెండు రోజుల్లోనే పనులు ప్రారంభం అయ్యాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

*-వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):*

## పాఠశాల పరిసరాలలో దుర్గంధం

### రోగాల బారిన పడుతున్న విద్యార్థులు



**మొవ్వ, జూలై 17 (నిఘా న్యూస్):** కూచిపూడి నుండి మొవ్వ వెళ్లే ప్రధాన రహదారిలో హెూలీ స్పిరిట్ స్కూల్ దగ్గర చెత్త వ్యర్థ పదార్థాలు డంపింగ్ చేయడం వల్ల స్కూలు విద్యార్థులు అక్కడ వచ్చే వాసనతో ఇబ్బంది పడుతున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఒకవైపు రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతుంటే ఒక పక్క వీరు వేసే వ్యర్థ పదార్థాలతో రోడ్డు ఎక్కడ ఉన్నదో కూడా తెలియడం లేదు.డెంగీ, విష జ్వరాలతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. కావున గ్రామ పంచాయతీ సిబ్బంది వ్యర్థ పదార్థాలు అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**హబ్సిగూడ, జూలై 17 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి సూచించారు. ఈ మేరకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ, డివిజన్ లోని గాంధీ గిరిజన బస్తీలో మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ పరిసరాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, దోమకాటుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తా చెదారం, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఇతర వస్తువులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఇ చందన, ఎంటమాలజీ ఎ.ఇ. నరేష్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ బానోత్ రమేశ్ నాయక్, కొండేరు స్రవంతి,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బానోత్ ఉమ, టీ పీక్లి, లక్ష్మి, ఆర్. పి.సరిత, స్వాతి, శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఉప్పల్, జూలై 17 (నిఘా న్యూస్):** లెన్స్ షిఫ్టింగ్, రోడ్ వైన్డింగ్ పనులు, శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏ ఈ బి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఉప్పల్ ఐ డి ఏ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్, సాయికృష్ణ నగర్, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేరా కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్ నెంబర్ -10, శ్రీనగర్ కాలనీ, కామాక్షి పురం, వాసవి నగర్, రాంరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలం అమ్మపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారి అభిషేకం,పల్లకి సేవలో పాల్గొన్న జడ్పీటీసీ నీరటి తన్వి రాజ్.ఈ సందర్భంగా వారు అత్యంత ప్రాశస్త్యమైన తొలి ఏకాదశి పండుగను ప్రజలందరూ నూతన ఉత్సాహంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

*-రాజేంద్రనగర్ జూలై 17 (నిఘా న్యూస్):*

ఈస్ట్ జోన్ లో..

# నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాలు

- నాణ్యతలేని అల్లం వెల్లుల్లి, ప్రమాదకర రసాయనాలతో పేస్ట్ తయారీ
- బహిరంగ మార్కెట్లో దర్జాగా అమ్మకాలు
- సమాచారం ఉన్న పట్టించుకోని టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు



**అంబర్ పేట్, జూలై 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధుల్లో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారుచేసి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సింథటిక్ కెమికల్స్ కలిపి నాణ్యతలేని అల్లం వెల్లుల్లితో అపరిశుభ్రమైన వాతావరణంలో పేస్టును తయారు చేస్తున్నట్లు తెలిసింది.ప్రధానంగా అఫ్జల్ గంజ్, సుల్తాన్ బజార్,అంబర్ పేట్, కాచిగూడ చిలుకలగూడా, వారాసిగూడ, లాలాపేట్ తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యాపారులు రహస్యంగా గోడౌన్ లను ఏర్పాటు చేసుకుని అక్కడ నకిలీ అల్లం వెల్లుల్లితో పేస్టును అక్రమంగా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటి తయారీలో హానికరమైన రంగులను ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. నాణ్యతలేని మురిగిపోయిన అల్లం వెల్లుల్లిలో సింథటిక్ ఫుడ్ కలర్,గమ్ పౌడర్,సోడియం బెంజోయేట్ (నెఫ్రోటాక్సిక్ పదార్థం) ను కలిపి పేస్టును తయారు చేస్తున్నట్లు తెలిసింది. మృదుత్వం కోసం కెమికల్ పౌడర్‌ను వాడుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా తయారుచేసిన నకిలీ అల్లం వెల్లుల్లి వేస్ట్ కు బ్రాండెడ్ పేర్లు పెట్టి వ్యాపారులు వీటిని కిరాణా షాపుల ద్వారా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యతలేని కెమికల్స్ ను కలిపి ఉన్న ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తిని ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయమై ఈస్ట్ టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం ఉన్న నకిలీ అల్లం వెల్లుల్లి తయారుదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో అంబర్ పేట్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నకిలీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు గత కొన్ని నెలలుగా అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి పెట్రో కార్, బ్లూ కోట్స్ పోలీసులకు నకిలీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రాల గురించి సమాచారమిచ్చినా వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# పాలేరులో దయాకర్ రెడ్డి పర్యటన





- పైనంపల్లి, జక్కేపల్లిలో చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన

**పాలేరు, జులై 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేటలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు.విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెండ్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హాఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం వినోద బాసు మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై చర్యలకు డిమాండ్





**ఇల్లందు, జూలై 17 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం పూసపల్లి గ్రామంలో వలస వాదిగా వచ్చిన గిరిజనేతకు అదే గ్రామానికి చెందిన ఓ సింగరేణి రిటైర్మెంట్ వ్యక్తి అండతో భూ కబ్జాలకు పాల్పడుతూ వాటిని విక్రయించి సొమ్ము చేసుకునేందుకు సన్నహాలు చేస్తున్న విషయంపై అనేక పత్రికలో వరుసగా కథనాలు వస్తున్న.నేటికీ రెండు శాఖల అధికారుల స్పందించక పోవడం పై ఆదివాసి సంఘాలు ఆగ్రహ హిస్తూన్నాయి. నేటికీ ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా వెనకబాటుపై కబ్జాదారులకు అడుగులకు మడుగులోత్తే అధికారులు తయారయ్యారంటున్నారు.సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తు కబ్జాదారున్ని ఎవరైనా ప్రశ్నిస్తే గిరిజన నేతకి అత్యంత భజనపరుడుగా పేరుగాంచిన ఓ లీడర్ వెంటనే రంగంలోకి దిగి భయభ్రాంతులకు గురి చేస్తాడనే వాదనలు అనేకం ఉన్నాయి. మార్పు రాని గిరిజనేత రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసి మన ఊరిలో మన రాజ్యం అన్నట్లుగా కబ్జాలు చేసిన అమ్మకాలు జరిగిన ఇక్కడే పరిష్కరించుకోవాలి ఎవరు ఎక్కడికి పోరాదు ఇతరులు గ్రామంలోకి రారాదు నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా భూ కబ్జాదారుడు స్థానిక గ్రామ పెద్దలను పిలిచి తీర్మానం చేసి మాట్లాడినట్టుగా సమాచారం.ఏఏది ఏమైనా కబ్జాలు ఆగేది లేదు షెడ్యూల్ ప్రాంతం కాబట్టి పూసపల్లి గ్రామం చుట్టు జరుగుతున్న భూ కబ్జాల విషయన్ని ఐటిడిఎ పి ఓ. కలెక్టర్ డీఎఫ్ఓ దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామంటూ పలు సంఘాల నేతలు తెలిపారు.

# పరిశుభ్రత తోనే వ్యాధులు దూరం




డాక్టర్.ఉప్పులేటి సుస్మిత

**ధర్మపురి, జూలై 17 (నిఘా న్యూస్):** ధర్మారంలోని వివిధ గ్రామాలలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉప్పులేటి సుస్మిత కోరారు.ధర్మారం మండలంలోని పత్తిపాక,కొత్తూరు గ్రామాలలో మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ,షుగర్,టీబీ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పత్తిపాక వైద్య శిబిరంలో 56 మందికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, నలుగురి నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించారు. మరియు కొత్తూరు గ్రామంలో 59 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో ఆరుగురు నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు మేడారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత తెలిపారు. అనంతరం రెండు గ్రామాలలోని పలు వార్డులను సందర్శించి,నీటి నిల్వలను తొలగించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎవరికైనా జ్వరాలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మండలంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సుస్మిత తెలిపారు. శానిటేషన్ సిబ్బందితో ప్రతి ఇంటింటికి దోమలు రాకుండా స్ప్రే చేయించారు. ఈ శిబిరంలో మలేరియా సబ్ నరసర్ అంజయ్య,డాక్టర్ జ్యోతి, ఎంఎల్ హెచ్ పి.శ్రీలత, సూపర్వైజర్ జయ,జీవ రాణి,హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత,మృనాలని,ఆశ వర్కర్లు,బీడింగ్ పర్సన్ వంశీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి లు శిరీష, అజ్మీర విజయ,కారోబర్ రవి,శానిటేషన్ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం



**పెబ్బేరు, జూలై 17 (నిఘా న్యూస్):** హిందూ సాంప్రదాయం ప్రకారం ఆషాడశుద్ధ ఏకాదశి (తొలిఏకాదశి) పురస్కరించుకొని బుధవారం పెబ్బేరు మండలంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే తల స్నాన మాచరించిన భక్తులు కుటుంబ సమేతంగా దైవదర్శనం చేసుకున్నారు. భక్తులరాకతో ఆలయాలన్నీ రద్దీగా మారగా వేదబ్రహ్మణులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారిని అర్చకులు అందంగా ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోపూజ,జమ్మి వృక్ష పూజ,భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన మైనారిటీ నేతలు



**వనపర్తి, జులై 17 (నిఘా న్యూస్):** వనపర్తి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బండారు శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సన్మానించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న మార్కెట్ కార్యాలయంలో శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ అక్తర్, వనపర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అనీస్ లు బండారు శ్రీనివాస్ గౌడ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తరించేందుకు శ్రీనివాస్ గౌడ్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలను అధిష్టానం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. భవిష్యత్తులో ఆయన సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోవాలని కోరారు.

## రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల ఘర్షణ




**తూప్రాన్, జూలై 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్దఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో సీనియర్ లు జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. సీనియర్లైన విద్యార్థులు జూనియర్లను గదిలో బంధించి కొట్టడంతో గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేశారు. వీరి తల్లిదండ్రులు గురుకులంలోకి చేరుకొని క్రమశిక్షణ లేకుండా పిల్లలు ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్త పరిచారు. ఎక్కడెక్కడినుండో విద్యను అభ్యసించడానికి గురుకుల విద్యాలయాల్లో పిల్లలను చేర్పిస్తే ఇలాంటి అల్లరి చేష్టలతో కొట్టుకోవడం ఏమిటని అసలు ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు.

## లైంగిక దాడులు పెరుగుతున్నాయి



**అనకాపల్లి, జూలై 17 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఫోక్సో కేసులు పెరిగిపోవడాన్ని ఆడబిడ్డలపై జరుగుతున్న అత్యాచారాలను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కాటేపల్లి అప్పారావు తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల చిన్న పిల్లలపై లైంగిక అత్యాచారాలు, వేధింపులు నానాటికి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సీవరేజ్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**సైదాబాద్, జులై 17 (నిఘా న్యూస్):** సైదాబాద్ డివిజన్ పరిధిలో శంకేశ్వర్ బజార్ లో కొనసాగుతున్న సివరేజ్ లైన్ మరమ్మతు పనులను మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, స్థానిక కార్పొరేటర్ అరుణతో కలిసి పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీవరేజ్ లైన్ దెబ్బ తినడంతో మరమ్మతులు చేపట్టమన్నారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## యాకుత్ పురాలో అన్నదానం



**రెయిన్ బజార్, జూలై 17 (నిఘా న్యూస్):** మొహర్రం పండుగ సందర్భంగా రెయిన్ బజార్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో యకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ పాల్గొన్నారు. అన్నదాన వితరణ చేసిన అనంతరం మాట్లాడారు. మొహర్రం పండుగ రోజున ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం. వారికి సహాయం చేయడం వంటివి చేయాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ వశీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంగ్టిలో తొలి ఏకాదశి ఉత్సవాలు



**కంగ్టి, జూలై 17 (నిఘా న్యూస్):** కంగ్టి మండల కేంద్రంలోని పాండురంగ మందిరంలో ప్రతిఏటలాగే ఆషాఢ తొలి ఏకాదశి బుధవారం సాయంత్రం హరినామ భజన చేస్తూ ఊరుచుట్టు తులసి కలిశాలు, వీణ వేసుకొని భజన చేస్తూ ఊరుచుట్టూ తిరుగుతు గుడిలముందు పూజా భజన ఆర్తి చేస్తూ గోపాలకాల గోల్ కాల్ అంటు ఈ సంవత్సర కాలం మంచిగా కావాలి వర్షలు బాగా కురువాలి పంటలు బాగపండాలని మొక్కులు మొక్కుతూ ఈ మాసంలో నిరంతరం ఏక హరినామస్మరణ కొనసాగిస్తారు. ఇలా మహారాష్ట్రలో పండరిపురంలో చేస్తారు. కంగ్టిలో పూరతనం కాలం నుండి చెస్తూ ఉంటారు. ఈ సందర్భంగా అఖండ హరినామ సప్తహాలో భజన పాండురంగ స్వామిని కీర్తిస్తూ రోజు వార్కారి సంప్రదాయ భజన చేస్థారు వచ్చే పౌర్ణమి వారం రోజుల వరకు ఈ ఉస్థవాలు ఉంటాయి అని నిర్వాహకులు జయకృష్ణ మహారాజ్ భజన మండలి తెలిపారు.

## పాండురంగ దేవాలయానికి బయలుదేరిన భక్తులు

### పూజారి జయ రామాచారి



**తాండూరు, జులై 17 (నిఘా న్యూస్):** భక్తి మార్గంతోనే మనిషి మానసిక ప్రశాంతంగా ఉంటాడని పూజారి జయ రామాచారి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడం మొదటి ఏకాదశిని పురస్కరించుకుని పల్లకి సేవతో భజన మండలి భక్తులు బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి కర్ణాటక రాష్ట్రంలోని హల్ కోడా గ్రామ శివారులోని పాండురంగ దేవస్థానం వరకు భజనలు చేసుకుంటూ వెళ్లి పాండురంగా స్వామికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ భజన మండలి భక్తులతో పాటు, గంగ్వార్ గ్రామ భజన మండలి భక్తులు, ఇతర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



**ధర్మపురి, జూలై 17 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో పండగ పూట విషాదం చోటు చేసుకుంది. దొంగతుర్తి గ్రామానికి చెందిన కారపూరి రాజ్ కుమార్ (20)అనే యువకుడు మద్యానికి బానిసయ్యాడు. అతడి తండ్రి మొగిలి చెడు అలవాట్లను మానాలని కుమారుడిని మందలించడంతో రాజ్ కుమార్ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు తండ్రి మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేశారు.

# రుణమాఫీపై మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు పాలాభిషేకం
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



**సిద్దిపేట, జులై 17 (నిఘా న్యూస్):** గత సాధారణ ఎన్నికల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టుగానే ఈ నెల 18న, మొదటి విడత లక్ష రూపాయల సల్ప ఋణ మాఫీని చేస్తూ కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీసం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రైతుల అభివృద్ధి కోసం రుణమాఫీతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నారని, అదేవిధంగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేసారు. ఇకనుండి సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్ రావుకు పతనం మొదలవుతుందని, రాబోయే రోజుల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చంద్ పాషా ఎన్ఎస్యుఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు, మందపల్లి సంపత్, గుడిమల్ల మల్లేశం, గొట్టిపర్తి చందు, బైరోజ్ రమేష్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, నాయకులు నాయకులు చిక్కుడు అనిల్, కొలను స్వామి, గొల్లిపల్లి శ్రీనివాస్, కొమ్ము రాజు, జీల రమేష్, రాకేష్, కొలను గణేష్, దేవరాయ చెంద్ర శేఖర్, గాడిచేర్ల సతీష్, కొమ్మరాజుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 1178 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదానం

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):** దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1178 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొండ శేఖర్ శ్రీలత దంపతులు,గజ్వేల్లి ప్రసాద రావు పావని దంపతులు,యామ సమత దేవరాజు దంపతులు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు,ప్రతాప స్వప్న సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు, రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, చల్లా సత్తయ్య, నక్క వేణు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




### డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద..

# సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు



**ఖమ్మం, జులై 17 (నిఘా న్యూస్):** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లల, సెక్షన్ 163 అంక్షలు అమలలో ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పాల్వంచ వద్ద గంజాయి స్వాధీనం

### పట్టుకున్న గంజాయి విలువ రూ.19.25 లక్షలు




**ఖమ్మం, జులై 17 (నిఘా న్యూస్):** ఆంధ్రా ఒరిస్సా బార్డర్ల మీదుగా వయా ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఒక కారులో గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ కారు కోసం పాల్వంచ వద్ద మాటు వేశారు. ఒరిస్సా నుంచి అక్రమంగా కారులో తరలిస్తున్న గంజాయిని పాల్వంచ సమీపంలో పట్టుకున్నారు. కారులో ఉన్న గంజాయిని తూకం వేయగా 77.2కేజీలుగా ఉంది. ఈ గంజాయి విలువ రూ. 19.25 లక్షలుగా ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనాలు వేశారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితుల్లో నరదేవ్ సింగ్,ఆతుల్‌పాల్ ఉన్నారు. కొత్తగా వచ్చిన ఎన్‌డీపీఎస్ చట్టాల ప్రకారం పట్టుకున్న గంజాయిని నిందితులను వీడియో తీసి కోర్టు ముందు హజరు పరిచారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ ఖరీమ్‌తోపాటు సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి, ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్‌లు అభినందించారు. గంజాయిని పట్టుకున్నది ఎక్కువగా ఖమ్మంలోనే ఏ రాష్ట్రానికి, ఏ ప్రాంతానికి గంజాయి తరలివెళ్లాలన్న జల్లా కేంద్రంగా ఉన్న ఖమ్మం మీదుగా వెళ్లాలి. కాని ఖమ్మంలో ఎక్కువగా ఖమ్మం రోడ్డు, మమత రోడ్డు, రఘునాథపాలెం,పుట్టకోట రోడ్డు, వెలుగుమట్ల ప్రాంతాలే ప్రధానం. ఈ ప్రాంతాల్లోఎక్కువ సార్లు గంజాయి పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. ఖమ్మంలో ఈ సంవత్సరం 62 కేసులు నమోదు కాగా 2249 కేజీల గంజాయిని పట్టుకున్నారు. 69 మందిని, వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఇదే ఖమ్మం పరిధిలో గత ఆరు సంవత్సరాల్లో 204 కేసులు నమోదు కాగా 9008 కేజీల గంజాయి పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. దాదాపు రూ. 15 కోట్ల విలువ చేసే గంజాయిని ఖమ్మం జిల్లాలో పట్టుకున్నట్లు అంచనాలు వేశారు.

# నేరెళ్ల శారదగౌడ్ కు ఘన సన్మానం



**కరీంనగర్, జూలై 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లో తెలంగాణ రాష్ట్రమహిళ కమిషన్ చైర్మన్ గా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన రామడుగు మండల వాసి, మాజీ జెడ్పిటిసి నేరెళ్ల శారద గౌడ్ ని సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురామ్ గౌడ్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం లో పుట్టి అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన శారద గౌడ్ సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శారద గౌడ్ మహిళా సమస్యలపై రాష్ట్రంలో పర్యటించి మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాకు చెందిన శారద గౌడ్ కి చైర్మన్ పదవి రావడం అందులో గౌడ బిడ్డకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని వారు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి హక్కుల కోసం వారు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మాస గోని సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బిజేపీ నాయకులు కొల్లు బాలరాజు కురుమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ అభిసాయి దత్త అనాధాశ్రమంలో పిల్లలకు, పాఠశాల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందజేశారు.

ఉప్పల్, జూలై 17 (నిఘా న్యూస్):

## అంబర్ పేటలో పీర్ల పండుగ

### దట్టీలు సమర్పించిన భక్తులు



**గోల్నాక, జూలై 17 (నిఘా న్యూస్):** మొహర్రం పండగను పురస్కరించుకొని అంబర్ పేట్ న్యూ అంబేద్కర్ నగర్ లోని పంజే ఆషీర్ ఖానాలో ఏర్పాటుచేసిన పీర్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దట్టీలను సమర్పించారు. ఆషీర్ ఖానా ముతావలి షేక్ యూసుఫ్ బాబా షా అలం ఖాద్రి చిస్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీర్లను కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను స్థానిక బస్తీలలో ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు షేక్ ఇబ్రహీం, షేక్ అహ్మద్ మహమ్మద్ ఇస్మాయిల్ శేఖర్, మల్లేష్, ఖదీర్ మహమ్మద్ మహబూబ్, యూసుఫ్ పాషా, బాబా జానీ, సయ్యద్ ఆయాస్, సయ్యద్ మోసిన్, షేక్ సల్మాన్, కరీం ఖాన్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూముస్లిం ఐక్యతకు నిదర్శనం మొహర్రం

### దట్టీలు కట్టి కానుకలు సమర్పించిన మాజీ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, జులై 17 (నిఘా న్యూస్):** భువనగిరి మున్సిపల్ పట్టణంలోని భార ఇమామ్ పీర్ల ఆశీర్ కానలో మొహరం పండుగ పురస్కరించుకుని పిర్ల ఊరేగింపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ విచ్చేసి పీర్లకు దట్టీలు కట్టి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ఆశర్ ఖాన సమస్యలను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, హీరేకార్ శ్రీనివాస్, బండారు రవివర్ధన్,పుట్ట గిరీష్ గౌడ్,ఎండి అఖిల్, బోయిని బాలయ్య బర్రె చిరంజీవి తదితరులు పాల్గొని దట్టి సమర్పించి ప్రార్థనలు చేశారు.

## ఏకాదశి సందర్భంగా బ్రాహ్మణ మహిళల ఆటా పాట





**వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలు పిల్లలు ప్రతీ ఏకాదశికి స్థానిక భీమేశ్వర ఆలయానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఈసంవత్సరం కూడా తొలి ఏకాదశి రోజున వేములవాడ పట్టణ బ్రహ్మణ మహిళలు స్థానిక భీమేశ్వర ఆలయంలో భక్తితో పారాయణం, పిల్లలు, పెద్దలు ఆటా పాటలు నిర్వహించారు. ఆటా,పాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పట్టణ బ్రాహ్మణ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్ కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హైదరాబాద్ బుద్ధ భవన్ లో వారిని కలిసి రాజన్న కండువా కప్పి, లడ్డు ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల విష్ణు ప్రసాద్, మోడిగే చంద్రశేఖర్, భీమ్ రాజ్ కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు సమస్యల కోసం పోరాటం



**మొవ్వ, జూలై 17 (నిఘా న్యూస్):** గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతు చట్టాన్ని రద్దుచేసి 2011 భూ రైతుల చట్టాన్ని అమలు చేయాలని బుధవారం మొవ్వ మండలం మొవ్వ గ్రామంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా మండలాల్లో గ్రామాలకు వెళ్లి సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా, గ్రామ రెవెన్యూ అధికారులు కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇవ్వాలని పంట రుణాలు, పంట బీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు అందేలా చేయాలని శీలం నారాయణరావు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కౌలు రైతులు కాకి రాజశేఖర్ ఎం. వేణు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పలువురు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా మొహర్రం

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్



**మేడ్చల్, జులై 17 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మొహరం పండుగ సందర్భంగా బుధవారం నిర్వహించిన పీర్ల పండుగ వేడుకలలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, మారుతి అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి దట్టి సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం లు అందరూ కలిసి మత సామరస్యంతో జరుపుకునే పండుగ మొహరం అని అన్నారు. ఎప్పుడు అందరూ సోదర భావంతో కుల, మతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి మెలిసి మొహరం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి అసోసియేషన్ అధ్యక్షులు సి.ఎచ్. అశోక్ గౌడ్,కోశాధికారి రాజు సాగర్, సభ్యులు అశోక్, షాదుల్లా లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హరీష్ రావు సాయం ఐదు వేలు



**సిద్దిపేట, జూలై 17 (నిఘా న్యూస్):** సిద్ధిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం రాముని పట్ల గ్రామంలో సఫాయి కార్మికుడు బచ్చల నర్సయ్య(70) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు. ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయంను తమ పార్టీ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జెర్రీపోతుల శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు గుజ్జ రాజు, నాయకులు భానుచందర్, గణేష్, బాబు తదితరులు ఉన్నారు.

## శ్రీలంక మాజీ కెప్టెన్ దారుణ హత్య



**శ్రీలంక, జూలై 17 (నిఘా న్యూస్):** శ్రీలంక అండర్ 19 మాజీ కెప్టెన్ ధామిక నిరోషన దారుణ హత్యకు గురయ్యారు. అంబలంగోడలోని ఆయన నివాసంలో భార్యా పిల్లల ఎదుటే కొందరు దుండగులు కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, రెండు సంవత్సరాలపాటు అండర్-19కి ఆడిన ధామిక 300 పరుగులు చేసి 19 వికెట్లు తీశారు.

# కాంగ్రెస్‌తోనే ముదిరాజ్ ల అభివృద్ధి



## బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**గండిపేట్, జూలై 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే ముదిరాజ్ సంక్షేమం సాధ్యమవుతుందని తెలంగాణ ముదిరాజ్ కో,అపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సమస్యలపై బహిరంగంగా ప్రస్తావించిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. ముదిరాజ్ కార్పొరేషన్ హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజ్ సామాజికవర్గం సామాజిక ఆర్థిక పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీకి,రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందన్నారు.తనను ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు పూర్తి బాధ్యతయుతంగా పనిచేసి ముదిరాజ్ ల ఐక్యత సాధించి వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో ముదిరాజులను ఓటు బ్యాంకుగానే వాడుకుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు ఒక టికెట్ కూడా ఇవ్వకుండా అవమానించిందని కానీ కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ సమస్యలపై సానుకూలంగా స్పందించి ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తనను మొదటి చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేలా కృషి చేస్తానని తెలియజేశారు.త్వరలో ముదిరాజ్ కులంలో విద్యావంతులు మేధావులు ఉద్యోగులు, మహిళలు కుల సంఘాల నాయకులతో సమైక్యమై ముదిరాజ్ కుల సంక్షేమానికి కావలసిన సూచనలు సలహాలు తీసుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, టీఎంఆర్ ఈఐఎస్ అధ్యక్షులు ఎండి ఫహీమ్ ఖురేషి ధనుంజయ్,పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్ లో బీరప్ప బోనాల జాతర



**వరంగల్, జూలై 17 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లాలోని రంగసాయిపేట ఉర్సు కరీమాబాదులో బీరన్న బోనాల జాతర ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య స్థానిక కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్ కొంతం మోహన్ కుల సంఘ గౌరవ అధ్యక్షులు మండల సీతారాములు అధ్యక్షులు మండల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చిగిరి కుమారస్వామి ఆలయ ప్రధాన పూజారి మండల యాదగిరి ఆలయ మాజీ అధ్యక్షుడు మండల నరసింహా రాములు మండల చిరంజీవి కంచ మల్లయ్య నంద రమేష్ చిగిరి పూర్ణ మండల రాములు సాంబయ్య గొట్టె కుమార్ రాంబాబు కొంగండి రాజేశ్వర్ జినుక దేవేందర్ రమేష్ పరమేష్ మండల రవీందర్ బక్కి రంజిత్ అర్జున్ కార్తీక్ బజ్జూరి రవి కక్ర కుమార్ డోలు కళాకారుల మండల శివ బృందం స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కరీమాబాదు ఉర్సు ఆలయాల్లో ముఖ్యఅతిథిగా సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఉర్సు బిరన్న దేవాలయ చైర్మన్ మరుపల్లి రవి ఇంటి నుండి డప్పు చప్పులతో నెత్తిపై పూజ సామాన్ల గంప నెత్తిన ధరించి ఆలయానికి చేరుకొని స్వామివారికి అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరా కోటేశ్వర్ ప్రమీల కుల సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు కరీమాబాద్ ఆలయ కమిటీ అధ్యక్షులు కోరే సదానందం ప్రధాన కార్యదర్శి కోరే నాగరాజు కోశాధికారి నరికే లక్ష్మణ్ కమిటీ సభ్యులు మిల్స్ కాలనీ పోలీస్ సిబ్బంది సీఐ మల్లయ్య ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# అలా వెళ్లారు... ఇలా వచ్చేశారు





- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నేతలు
- సొంత గూటికి తిరిగి వచ్చేసారు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హరీష్ రావు

**పటాన్ చెరు, జూలై 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు తిరిగి సొంత గూటికి చేరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారతి నగర్ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పాటీ సత్యనారాయణ, బీఆర్ఎస్ భారతినగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు దేవేందర్ చారి, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు జావిద్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశానికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో వెళ్లిన పాటీ సత్యనారాయణ, దేవేందర్ చారి, జావిద్ బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి అధ్వర్యంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వారికి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు.

## జులై 21 నుండి నవోదయ శిక్షణ



**పెద్దపల్లి, జూలై 17 (నిఘా న్యూస్):** ప్రారంభం కానుందని ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రకటించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం నవోదయ నోటిఫికేషన్ విడుదలైందని, దీనికి శిక్షణ తప్పనిసరిగా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రాథమిక స్థాయి నుండి పోటీ పరీక్షల పట్ల అవగాహన పెంచేందుకు, పిల్లల్లో పోటీ తత్వం పెంచేందుకు చేపట్టిన కార్యక్రమమని సమ్మయ్య తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు జరుగుతుంది. పాఠశాల సెలవు రోజుల్లో రెండు గంటల పాటు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ 4, 5 తరగతుల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఊషన్నపల్లి, గంగారం, చుట్టుపక్కల గ్రామాల పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9989733035 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## దోమల ఎబిట్ పిచికారి



**విశాఖపట్నం/మాడుగుల, జూలై 17 (నిఘా న్యూస్):** మాడుగుల పురవీధుల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఎబిట్ పిచికారి చేస్తున్నారు. ముఖ్యంగా లార్వా నాశనం అయితే దోమల నివారణ జరుగుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షాలు కురుస్తున్న వేళ ఇటీవల అన్ని చోట్ల దోమలు లార్వా పెడితే అనేకమంది మలేరియా లాంటి రోగాలు బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ నివాసంలో సాయిబాబా పూజ





**పటాన్ చెరు, జూలై 17 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి నివాసంలో శ్రీ షిరిడి సాయిబాబా పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా మాలాధారణ చేసిన భక్తులు, చైర్మన్ పాండురంగారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా, భజన కార్యక్రమాలు నిర్వహించారు. 21 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సాయిబాబా దీక్ష నిర్వహిస్తున్నట్లు చైర్మన్ టిపిఆర్ తెలిపారు. కార్యక్రమంలో కే.కరుణాకర్ రెడ్డి, రుశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మకం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్.కోట రాంబాబు



**మధిర, జులై 17 (నిఘా న్యూస్):** ఒకేసారి రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీ చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు అన్నారు. బుధవారం పత్రికలకు అయన ఓ ప్రకటన విడుదల చేశారు. 2004లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయగా, తిరిగి 20 ఏళ్ల అనంతరం నేటి సీఎం రేవంతరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోమారు సంపూర్ణ రుణమాఫీ చేసిందన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకుందన్నారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ మొదటి ఐదేళ్లలో దఫాల వారీగా నామ మాత్రమే మాఫీ చేయగా మరో ఐదేళ్లలో కేవలం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ప్రతీ పథకం అమలుకు విధివిధానాలు తప్పనిసరని కానీ అవగహన లేని విపక్షాలు రుణమాఫీ విధానాలపై విమర్శలు చేస్తుండటం రుణమాఫీని వ్యతిరేకిస్తున్నట్టే అని అన్నారు. ఈ మేరకు రైతులు వాస్తవాలను గమనించాలన్నారు. ప్రతీ రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.



రంగసాయిపేటలో బిరన్న దేవస్థానంలో మాట్లాడుతున్న మంత్రి కొండ సురేఖ కురుమ కులస్తుల అందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఏకాదశి పండుగ రోజు నుండి మళ్లీ ఏకాదశి పండుగ వచ్చేవరకు ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరారు.

*వరంగల్ జూలై 17 (నిఘా న్యూస్):*

## నేను ఆరోగ్యంగానే ఉన్నాను : ఆర్ నారాయణ మూర్తి



**పంజాగుట్ట, జూలై 17 (నిఘా న్యూస్):** పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారనే విషయం తెలిసి చాలా మంది ఆందోళన చెందారు. దీంతో తాను ఆరోగ్యంగానే ఉన్నానని ఆయన వెల్లడించారు. తన గురించి ఎవరూ కంగారు పడద్దని కోరారు. నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం తీసుకుంటున్నానని తెలిపారు. దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నానని పేర్కొన్నారు.

## ఆసుపత్రి నుంచి కవిత డిశ్చార్జ్



**న్యూఢిల్లీ, జూలై 17 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్సీ కవిత డిశ్చార్జ్ అయ్యారు. ఆమెను పోలీసులు తిహార్ జైలుకు తరలించారు. జ్వరం, ఇతర సమస్యలతో బాధపడుతుండటంతో నిన్న ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## వలిగొండలో మొహర్రం వేడుకలు



**వలిగొండ, జూలై 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాగారం గ్రామంలో మొహరం వేడుకలు ప్రత్యేకత సంచరించుకుంటుంది. ప్రత్యేకంగా మొహరం పండుగ చివరి రోజు మొహరం పండుగ రోజు మూడు గ్రామాల పీర్ల బంధాలు తెలియజేస్తాయి. నాగారం గ్రామంలో వెలిసిన వలి భాషకు నెమలి కాల్వ లాల్ సాబ్ తమ్ముడు అందుకు ప్రతి సంవత్సరంఅన్నను కలవడానికి నెమలి కాల్వ లాల్ సబ్ మొహరం రోజు నాగారం వచ్చి కలుస్తాడు. అదేవిధంగా గొల్నే పల్లి వలి భాష నాగారం వలి భాషకు అన్న. అన్నను కలవడానికి ప్రతి మొహరం రోజు నాగారం నుండి గొల్నేపల్లి కి వెల్లి కలుస్తాడు. సాయంత్రం తమ్ముడు వచ్చి అన్నను పలకరిస్తేనే అన్న లేస్తాడు, ఇది ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొహర్రం ఉత్సవాలు



**నారాయణపేట, జూలై 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని స్థానిక ఉట్కూరులో బుధవారం ఈ మామే హుస్సేన్ ఇమామే హసన్ పీర్ల పండుగ సవారి భారీ బంద బస్తి మధ్యన కొనసాగింది. భక్తులు కర్ణాటక మహారాష్ట్ర ల నుండి భారీ ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. పీర్ల పండుగను హిందూ ముస్లిం భేదాలు లేకుండా మసిదు దగ్గరకు వచ్చి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. నారాయణపేట జిల్లా నలుమూలల నుండి నారాయణపేట జిల్లాలో నుంచి ప్రజలు తరలివచ్చారు. ఊరేగింపులు ఇంచార్జ్ ఎస్సై ఎండి నవీద్ తో పాటు పోలీస్ బలగాలు పాల్గొన్నారు. ప్రశాంతంగా ముగిసిన పీర్ల పండుగ ఊరేగింపు.



బాగ్ అంబర్ పేట్ పాముల బస్తి కమాలుద్దీన్ ఆశిరా?నాలో పీర్ల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పురాతన ఆశిరా? నాలో ఏర్పాటుచేసిన పీర్లకు కులమతాలకతీతంగా హిందూ ముస్లింలు దట్టీలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం పీర్లను స్థానిక బస్తీలలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కాసిం తదితరులు పాల్గొన్నారు.

*–బాగ్ అంబర్ పేట్, జూలై 17 (నిఘాన్యూస్):*

# సీఐ జితేందర్ రెడ్డిని అరెస్టు చేసేంతవరకు పోరాటం




- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్
- ఎస్సై శ్రీనివాసులు యాది సభకు

### హాజరైన డిబీఎఫ్ నేతలు

**నల్లబెల్లి/హన్మకొండ, జూలై 17 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డితో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని నారక్కపేటలో ఏర్పాటుచేసిన ఎస్ఐ శ్రీనివాస్ యాదిసభకు హాజరై నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల మీద రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, సమాజానికి రక్షణగా నిలవాల్సిన దళిత పోలీసులకే రక్షణ లేకుండా పోయిందని, పోలీస్ శాఖలో కుల వివక్షత సిగ్గుచేటని విమర్శించారు. ఎస్ఐ శ్రీనివాస్ ది ఆత్మహత్య కాదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యగానే పరిగణిస్తున్నామని, దీనికి ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. శ్రీనివాస్ మృతిపై సిబిఐతో విచారణ జరపాలని, దోషులందరినీ కఠినంగా శిక్షించాలని, ఆయన భార్యకు గ్రూప్ వన్ ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత, సామాజిక, ప్రజాసంఘాలను కూడగట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులికల్పన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, రాష్ట్ర నాయకుడు కొమ్ముల కరుణాకర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు బౌతు రాధ, మాడుగుల రజిత,గుండాల సునీత తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



### మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ

**గండిపేట్, జూలై 17 (నిఘా న్యూస్):** నార్సింగి మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి మంచిరేవులలో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు చైర్మెన్ కౌన్సిలర్ లంకల పద్మవీరరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామని,ఈ మేరకు కౌన్సిలర్లు, అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ప్రెసిడెంట్ శ్రీరాములు,మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, రవి, శ్రీనివాస్,యూత్ సభ్యులు థామస్, శశిధర్ రెడ్డి, కిరణ్, ప్రశాంత్ రెడ్డి,రాజు గౌడ్, జయరాజు,ప్రశాంత్ రెడ్డి,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో డ్రంక్ ఆండ్ డ్రైవ్

**ఉప్పల్, జూలై 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్ లో ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ డిసిపి మనోహర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి మనోహర్ మాట్లాడుతూ మద్యం సేవించి వానలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించిన వారికి అవగాహన కల్పించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాల్లను నడపరాదని ఎన్ని కార్యక్రమం నిర్వహించినప్పటికీని వారిలో మార్పు రావట్లేదని ఆవేద వ్యక్తం చేశారు. అనంతరం ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మద్యం సేవించి వానలు నడపరాదని ఉప్పల్ సర్కిల్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు అనేక నిర్వహిస్తున్నామని చెప్పారు.



ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, ప్రమోద్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాగీర్ లో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు



### డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

**బండ్లగూడ జాగీర్, జూలై 17 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ కట్ట మైసమ్మ దేవాలయంలో గ్రామ పెద్దలతో బోనాల పండుగ, ఎర్రకుంట కట్ట సుందరీకరణ పనులు చేపట్టేందుకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బోనాల కమిటీ నూతన చైర్మన్ గా చేవెళ్ల యాదిరెడ్డి, వైస్ చైర్మన్ గా మాజీ ఎంపీటీసీ సంతోష్ ముధిరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఆలయాలకు వచ్చేభక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఎర్రకుంట కట్టను ఒక మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్షాకోట్ గ్రామంలోని పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు,వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో పాలన అస్తవ్యస్తం

### మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**తిరుమల, జూలై 17 (నిఘా న్యూస్):** వైసీపీ పాలనలో అధికారుల అస్తవ్యస్త పనితీరును చంద్రబాబు గాడిలో పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏకాదశి సందర్భంగా బుధవారం ఆయన తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరించి, పారదర్శక పాలన అందించేందుకు 7 శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు పత్రాలను విడుదల చేశారని వివరించారు. త్వరలో మద్యం, ఆర్థికశాఖపై పత్రాలను విడుదల చేయనున్నారని తెలిపారు. వైఎస్. జగన్ ఐదేండ్ల ఆరాచక పాలన, అన్యాయాలను , దోపిడిని ప్రజలకు వివరించనున్నామని పేర్కొన్నారు.వైసీపీ నాయకులు తమ స్వార్థం కోసం అన్ని శాఖలను ఉపయోగించుకుని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ చట్టంతో దుర్మార్గాలు చేయాలని చూశారని విమర్శించారు. లోపాలను సరిదిద్దుకుని రాబోయే కాలంలో స్వచ్ఛమైనపాలననుచంద్రబాబు నాయకత్వంలో చూడబోతున్నామని వివరించారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఇంటింటికే వెళ్లి పెంచిన పెన్షన్లు అందజేశామని తెలిపారు. త్వరలో అసెంబ్లీ సమావేశాలు జరుగున్నాయని వెల్లడించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఏపీ సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని కోరుకున్నానని తెలిపారు.

## గందరగోళంగా రుణమాఫీ గైడ్‌లైన్స్

### మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 17 (నిఘా న్యూస్):** రుణమాఫీపై గైడ్‌లైన్స్ గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీకి ఇన్ని ఆంక్షలు ఎందుకు పెట్టారని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. రైతులందరికీ అందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీపై రేవంత్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా విపత్తులోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 29వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. ఏదో కొంతమందికి రుణమాఫీ చేసి సంబరాలు చేసేందుకు సిద్ధపడకండి అని హితవు పలికారు. పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు వేయాలని.. లేకపోతే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసినట్లే అని అన్నారు. పాస్‌బుక్ ప్రామాణికం అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆంక్షలను చెప్పలేదని, మేనిఫెస్టోలో పెట్టలేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ముగ్గురిని బలిగొనన ఈత సరదా

### ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం

**సూర్యాపేట, జూలై 17 (నిఘా న్యూస్):** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది. క్వారీ గుంతలో ఈతకు వెళ్లిన ముగ్గురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతులు శావల్య రాజు (45) అతడి కూతురు శ్రావల్య ఉష (12),శ్రీపాల్ రెడ్డి (40) గా గుర్తించారు. మృతులు హైదరాబాద్ నుంచి బంధువుల ఇంటికి వచ్చి స్థానిక క్రషర్ గుంతల్లో ఈతకు వెళ్లినట్లు సమాచారం. చుట్టుపు చూపుగా వచ్చి ఒకేసారి ముగ్గురు మృత్యువాత పడటంతో బొప్పారంలో విషాదఛాయలు అలుము కున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారీగా గంజాయి పట్టివేత ముగ్గరు వ్యక్తుల అరెస్ట్

**నల్లగొండ, జూలై 17 (నిఘా న్యూస్):** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 73.825 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి గుండా గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. అనుమానస్పదంగా వెళ్తున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 18,45,625 రూపాయలు ఉంటుందని చెప్పారు. నిందితులు అశోక్ కుమార్, దీపు కుమార్, సుష్మా రాయ్‌ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు బారిని పడి యువత భష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు.

## నిజామాబాద్‌లో బ్యాంక్ మేనేజర్ మోసం

### ఖాతాదారుల పేరుతో రుణాలు తీసి డ్రా 5కోట్ల వరకు మోసం చేసి పరార్

**నిజామాబాద్, జూలై 17 (నిఘా న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంగా భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాతాదారుల డబ్బులను లాగేసుకున్న ఓ బ్యాంక్ మేనేజర్ ఉడాయించాడు. దాదాపు ఐదుకోట్ల వరకు ఖాతాల్లో ఉన్న నగదును లాగేసుకున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్‌లోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని తెలిసింది. ప్రైవేటు వ్యక్తుల పేరిట రూ.కోట్లల్లో స్కాం చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు గుర్తించిన లెక్కల ప్రకారం 42 మంది ఖాతాల్లో రూ. 5 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. శివాజీ నగర్ బ్యాంకులో పని చేస్తున్న బ్యాంక్ మేనేజర్ అజయ్.. ముద్ర, బిజినెస్, పర్సనల్, విద్యా, ఓ.డి. రుణాల పేరుతో ఖాతాదారుల పేర్లతో రుణాలు తీసుకున్నాడు.అయితే వాటిని లబ్దిదారుల ఖాతాకు కాకుండా నేరుగా తన ఖాతాలకు మళ్లించాడు. ఆ తర్వాత పలువురికి ఈఎంఐ చెల్లించాలని బ్యాంకు నుంచి వారి ఫోన్లకు సందేశాలు వెళ్లాయి. దీంతో పాటు మరి కొందరు డిఫాల్టర్ అయ్యారు. బాధితులు బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా స్కాం జరిగిన విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై అప్రమత్తమైన యూనియన్ బ్యాంక్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. బాధితులను పిలిపించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం స్కాంకు పాల్పడిన సదరు అధికారి అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు అధికారులు ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. అజయ్ గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వాడుగా గుర్తించారు. అతని కోసం గాలిస్తున్నారు.



## ఆర్టీసీలో ప్రయాణం చేసిన... మహిళా విజేతలకు బహుమతులు

**వేములవాడ, జులై 17 (నిఘా న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీ ఎమ్‌డి సజ్జనార్ ఆదేశానుసారం వేములవాడ నుండి హైదరాబాద్ డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టారు. పదిహేను రోజులకు ఒకసారి డ్రా తీసి విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది. వేములవాడ బస్టాండ్ యందు జూలై ఒకటి నుంచి జూలై 15 వరకు మధ్యలో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల నుంచి ముగ్గురిని లక్కీ డ్రా లో ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా పి..అఖిల, అనంతుల లలిత, ఎస్.సంధ్య అను విజేతలకు విశాల షాపింగ్ మాల్ వేములవాడ వారు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ, ట్రాఫిక్ ఇంచార్జ్ సత్యనారాయణ, పి ఆర్ ఓ శ్రీనివాస్ తో పాటు టీ జీ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతబోమ్మాలి మూలపేటలో విమానాశ్రయం



**శ్రీకాకుళం, జూలై 17 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లావాసులకు తీపి కబురును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అందించారు. ఎయిర్పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు మూలపేటతో పాటు మరో మూడు ఎయిర్పోర్ట్స్ నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదనలు పంపించారని అధికార వర్గాల భాగోటా. చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచే ఓ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. మంత్రి, భాజపా నేత సత్యకుమార్ యాదవ్ రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాలు నిర్మించేందుకు అడుగులు వేస్తున్నారంటూ మంగళవారం 'ఎక్స్' వేదికగా తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు సమీపంలో ఓ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. పౌరవిమానయానశాఖా మంత్రిగా జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యవహరిస్తుండటంతో ఈ ఆలోచన మరింత వేగంగా ఆచరణలోకి రావొచ్చనే చర్చలు ఊపందుకున్నాయి. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బహుళార్థ సాధక ప్రాజెక్టుల రూపకల్పనతో జిల్లా దశ,దిశను మార్చేందుకు ప్రాధాన్యమిస్తోంది. ఇటీవల భోగాపురం విమానాశ్రయ పనులు సందర్శనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు భోగాపురం నుంచి మూలపేట వరకు ఆరు వరుసల సాగర నడవ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. జాతీయ రహదారికి సాగర నడవకు మధ్య అనుసంధాన రహదారులు ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. విశాఖపట్నం నుంచి మూలపేట వరకు సీడ్ యాక్సెస్ రహదారిగా అభివృద్ధి చేయడంతో పర్యాటక రంగం, చేపల ఎగుమతులు, శీతల గిడ్డంగుల ఏర్పాటు జరుగుతాయన్నారు. మూలపేట పోర్టుకు సమీపంలో విమానాశ్రయం నిర్మించాలనే ప్రతిపాదన తమ శాఖ వద్ద ఉందని సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు.

## త్వరలో యూఏఈ లో దక్షిణాది సినిమా వైభవోత్సవం

### పాన్ ఇండియన్ స్టార్స్‌తో మెరిసిన ఐఐఎఫ్ఏ ఉత్సవం



**హైదరాబాద్, జూలై 17 (నిఘా న్యూస్):** సౌత్ ఇండియన్ సినిమా సాధించిన విజయోత్సవ సంబరాలను చేసుకుంటూ దక్షిణాది గొప్పతనాన్ని హైలైట్ చేస్తూ తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చిత్ర పరిశ్రమలు సంయుక్తంగా ఐఐఎఫ్ఏ ఉత్సవం–2024ను యూఏఈ–అబుదాబిలోని యాస్ ద్వీపంలో సెప్టెంబర్‌లో అంగరంగ వైభవంగా జరపనున్నట్లు మిరల్ గ్రూప్ కమ్యూనికేషన్స్, డెస్టినేషన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తగ్రిద్ అల్ సయిాద్ బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. యూఏఈ టోలరెన్స్ అండ్ ఎగ్జిస్టెన్స్ మంత్రి షేక్ నహ్యాన్ బిన్ ముబారక్ ఏఐ నహ్యాన్ సమక్షంలో అబుదాబి, మిరల్‌ల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్ అండ్ టూరిజంతో భాగస్వామ్యంతో సౌత్ ఇండియన్ సినిమా సగర్వంగా తన ప్రశస్తిని చాటుకోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

### వైద్యుడి ఇంటిముందు ఆందోళన

### పోలీసుల అదుపులో డాక్టర్






**కారేపల్లి, జులై 17( నిఘా న్యూస్):** మండల పరిధిలోని మాణిక్యరం గ్రామానికి చెందిన రేపాకుల లాలయ్య షుగర్ చర్మం వ్యాధితో బుధవారం కారేపల్లి మండల కేంద్రంలో స్వామినేని రాఘవులు హాస్పిటల్ కి రావడంతో పెన్సిల్ ఇంజక్షన్ తోపాటు ఐదు ఇంజక్షన్లు వేయడంతో ఐదు నిమిషాలకె లాలయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన లాలయ్య మృతి చెందడంపై కుటుంబ సభ్యులు డాక్టర్ వేసిన ఇంజక్షన్ వికటించినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు చేరుకోవడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. అక్కడికి చేరుకున్న పోలీసులు డాక్టర్ ను అదుపులోకి తీసుకున్నారు.

### గూడెం పోయినా కార్యకర్తలు...

# గుండె ధైర్యాన్ని కోల్పోవద్దు

- పార్టీ మారడానికి గూడెంకు మనసు ఎట్లా వచ్చింది
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలయ్యేంత వరకు నిద్రపోయేది లేదు
- కాంగ్రెస్ హమీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సే
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**పటాన్‌చెరు, జూలై 17 (నిఘా న్యూస్):** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీ మారడానికి ఆయనకు మనసు ఎలా వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అగ్రహం వ్యక్తం చేశారు. మహిపాల్ రెడ్డికి మూడుసార్లు టికెట్ ఇచ్చి పార్టీ గౌరవించిందని, తాము, కార్యకర్తలు గల్లి గల్లి తిరిగి గెలిపిస్తే పార్టీ మారడం న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే 'గూడెం' పోయిన గుండె ధైర్యాన్ని కోల్పోవద్దు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు హరీష్ రావు ధైర్యం ఇచ్చారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు పటాన్ చెరు నియోజకవర్గానికి నిధులు వరద ప్రవాహంగా అందించామని, అడగడమే తడవుగా జీవోలు తీసుకొచ్చి నియోజకవర్గానికి అన్నింటిలో అగ్రగామిగా నిలిపామన్నారు. పార్టీకి కష్టాలు వస్తాయి. పార్టీ ప్రతిపక్షంలో ఉంటది. 15ఏళ్లు అధికారంలో ఉన్నాం కదా.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీని వీడడం అన్యాయమన్నారు. వైసిపిలో టికెట్ రాక ఇబ్బంది పడితే మహిపాల్ రెడ్డికి తమ పార్టీ గుండెకు హత్తుకుని టికెట్ ఇచ్చి గెలిపించుకుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెళ్ళిపోయినంత మాత్రాన పార్టీ పోదని, పార్టీకి సిద్ధాంతం, కార్యకర్తలు ముఖ్యమన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టుకు వెళ్ళమని, సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేంత వరకు నిద్రపోయేది లేదని, వాళ్లను వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని హరీష్ రావు అన్నారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పటాన్ చెరు నియోజకవర్గంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే అని చెప్పారు. 2001లో కేసీఆర్ ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించారని, అప్పుడు కూడా కుట్రలు జరిగాయని, 14 ఏళ్లు శ్రమించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన 12 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నాడని, అప్పుడు పార్టీ పని అయిపోయిందని అన్నోళ్లే కాలగర్భంలో కలిశారని, పార్టీ మాత్రం నిలబడిందన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కండువాలు కప్పుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జీవోలకు ముఖ్యమంత్రి చెప్పే మాటలకు పొంతన ఉండడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందిందని, 6 గ్యారంటీ హామీల్లో ఒక బస్సు తప్ప అన్ని తుస్సుమన్నాయని ఎద్దేవ చేశారు. కెసిఆర్ పాలనకు ఇప్పటి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు తేడా గమనిస్తున్నారని చెప్పారు. రైతు రుణమాఫీ విషయంలో మాటలు చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు కోతలు విదిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎక్కడైనా సరే ఒకేసారి అధికారంలోకి వస్తదని రెండవసారి గెలవదని, తెలంగాణలో భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదేనని, ఏ ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దని, తనకు సిద్దిపేట దూరం అని పటాన్ చెరు దగ్గర అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, కష్టకాలంలో పార్టీ వెంట ఉండి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి గౌరవం దక్కే విధంగా తాను బాధ్యత తీసుకుంటానని హరీష్ రావు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ శాసనమండలి చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లెపల్లి సోమిరెడ్డి కొలన్ బాల్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి వెంకటేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ చారి, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐ జితేందర్ రెడ్డిని అరెస్టు చేసేంతవరకు పోరాటం

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్

### ఎస్సై శ్రీనివాసులు యాది సభకు హాజరైన డిబీఎఫ్ నేతలు




**నల్లబెల్లి/హన్మ కొండ, జూలై 17 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డితో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని నారక్కపేటలో ఏర్పాటుచేసిన ఎస్ఐ శ్రీనివాస్ యాదిసభకు హాజరై నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల మీద రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, సమాజానికి రక్షణగా నిలవాల్సిన దళిత పోలీసులకే రక్షణ లేకుండా పోయిందని, పోలీస్ శాఖలో కుల వివక్షత సిగ్గుచేటని విమర్శించారు. ఎస్ఐ శ్రీనివాస్ ది ఆత్మహత్య కాదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యగానే పరిగణిస్తున్నామని, దీనికి ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. శ్రీనివాస్ మృతిపై సిబిఐతో విచారణ జరపాలని, దోషులందరినీ కఠినంగా శిక్షించాలని, ఆయన భార్యకు గ్రూప్ వన్ ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత,సామాజిక, ప్రజాసంఘాలను కూడగట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులికల్పన, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, రాష్ట్ర నాయకుడు కొమ్ముల కరుణాకర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు బౌతు రాధ, మాడుగుల రజిత,గుండాల సునీత తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి పర్యటనలో నితిన్ గడ్కరి



**శ్రీకాళహస్తి, జులై 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ఎయిర్ పోర్ట్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అందజేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని జయిస్తేనే పదిలంగా ఆరోగ్యం

### మానసిక వైద్య నిపుణులు డాక్టర్ మెర్సి



**వికారాబాద్, జులై 17 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో మనిషి ప్రశాంతతకు నోచుకోకుండా పని ఒత్తిడితో మనిషి మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ మెర్సి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్, డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో సంబంధిత వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. హడావిడి జీవితంలో మనిషి మానసిక ప్రశాంతతకు విస్మరించడంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని సూచించారు. దీంతోపాటు మానసిక ఒత్తిడికి కారణాలు అనేకం తెలిపారు. కుటుంబ సమస్యలు, నిరుద్యోగ సమస్య, అనారోగ్య సమస్యలు, ధూమపానానికి,మద్యపానానికి బానిస కావడం,తదితర కారణాలు తెలిపారు. అధిక ఒత్తిడికి గురి అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. పని మీద పట్టు కోల్పోవడం, చేసే పని మీద ధ్యాస లేకపోవడం, చేసే పని మీద నమ్మకం కోల్పోవడం, ఒకే అంశంపై అధికంగా ఆలోచించడం, దీంతో నిద్ర లేకపోవడం, ఆకలి మందగించడం, తదితర లక్షణాలు కనిపించిన వెంటనే మానసిక ఒత్తిడికి గురైనట్లు పరిగణించి మానసిక వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని సూచించారు. మానసిక వైద్య నిపుణులు మానసిక ఒత్తిడికి గురైన వారికి కౌన్సిలింగ్ లో భాగంగా వారి జీవన విధానాన్ని తెలుసుకొని, వారికి మార్గనిర్దేశకంగా ఉండి, ఆరోగ్య నియమావళి పాటించే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అవసరం మేరకు మాత్రలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. థెరపి చేయడం జరుగుతుందని తెలిపారు. మనిషి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని హిత బోధ చేశారు. మొట్టమొదట.. ఉన్న సమయంలో కొంత సమయాన్ని మానసిక ప్రశాంతతకు కేటాయించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. వ్యాయామం చేయడం, యోగా చేయడం, ధ్యానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమావళి లో భాగంగా ప్రతిరోజు రాత్రి సమయాను సారంగా 6 గంటల నుండి, 8 గంటల వరకు గాఢంగా నిద్రించాలని తెలిపారు. ఏదైనా పని చేసేటప్పుడు ఒత్తిడిగా అనిపిస్తే ఆ సమయంలో విరామం పాటించడం ఉత్తమమని సూచించారు. నీరు అధికంగా త్రాగాలని అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారమే భుజించాలని పేర్కొన్నారు. పోషక విలువల ఆహారము ప్రాముఖ్యతను తెలిపారు. టీ, కాఫీ, మద్యపానం ధూమపానం అలవాటు ఉన్నవారు తగ్గించాలని కోరారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ మానసిక ఒత్తిడిని జయించి, ప్రశాంత వాతావరణంలో జీవనం గడపడానికి అలవాటు చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సేయిలింగ్‌లో అష్రఫ్, అఖిలకు స్వర్ణాలు



హైదరాబాద్, జూలై 17 (నిఘా న్యూస్) 15వ మాన్‌సూన్ రెగట్టా హాఫ్ రిగ్ ఫ్లీట్‌లో నగరానికి చెందిన సయ్యద్ అష్రఫ్, కొప్పుల అఖిల స్వర్ణ పతకాలు గెలిచారు. మూడో రోజు బుధవారం జరిగిన పోటీల్లో సికింద్రాబాద్‌లోని తారా బాయ్స్ హోమ్‌కు చెందిన సయ్యద్ అష్రఫ్(11) బంగారు పతకంతో పాటు లైట్ ఫ్లీట్ ట్రోఫీ గెలిచాడు. నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన యువరాజ్ గుప్తా(9), ఉద్భవ్ స్కూల్‌కు చెందిన పార్థు తెలుగు(11) వరుసగా రజతం, కాంస్యాలు సొంతం చేసుకున్నారు. బాలికల హాఫ్ రిగ్ ఫ్లీట్‌లో అఖిల కొప్పుల(13) స్వర్ణం, రెయిన్‌బో హోమ్స్ ముషీరాబాద్‌కు చెందిన నికిత జీరు(12) రజతం సాధించారు. అండర్ 16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో మూడో రోజు కూడా గోవర్ధన్ పల్లార జోరు కొనసాగించాడు. అతనితో పాటు స్థానిక సెయిలర్లు లాహిరి కొమరవెల్లి, దీక్షిత కొమరవెల్లి సిస్టర్స్ ఒక్కో రేసు చెప్పున గెలుపొందారు. మరో నాలుగు రేసులు మిగిలున్న విభాగంలో గోవర్ధన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. దీక్షిత మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడో రోజు పోటీల్లో లాహిరి స్టార్‌గా నిలిచింది. అండర్–18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకు చెందిన వైష్ణవి వీరవంశం–శ్రావన్ కేత్రవాత్, తనూజ కామేశ్వర్–గణేశ్ పీర్కట్ల జోడీలు తొలి రెండు స్థానాల్లోనే కొనసాగుతున్నారు. ఐఎల్‌సీఏ 4 బాలుర విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సౌమ్య సింగ్ అగ్రస్థానంలో ఉండగా తెలంగాణకు చెందిన మాన్య రెడ్డి మూడో స్థానంలో నిలిచింది.



అనారోగ్యంతో హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.
– ఎల్బీనగర్ జూలై 17 (నిఘా న్యూస్):

## ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు

- పంచాయతీ కార్యదర్శులపై ఎంపిఓ ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**అబ్దుల్లాపూర్‌మెట్, జులై 17(నిఘా న్యూస్):** ఖాళీ ప్లాట్ లకు ఇంటి నెంబర్లు కేటాయించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ఎంపీఓ అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తారామతిపేట్ , బాట సింగారం గ్రామాల పరిధిలోని భూదాన్ భూములలో ఇల్ల నిర్మాణాలకు అనుమతులు లేవు. కానీ అందుకు విరుద్ధంగా తారామతిపేట, బాటసింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వడంతో పాటు, ఖాళీగా వున్న స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చారు. తారామతిపేట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 39ఎకరాల భూధాన్ భూమి వున్నది. అందులో ఇల్లు నిర్మాణాలకు అనుమతులు లేవు కానీ 21ఇల్లు నిర్మాణాలకు గ్రామ పంచాయితీ కార్యదర్శి అనుమతి ఇచ్చారు. అదే గ్రామములో కమర్షియల్ భూమిలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయగా గ్రామ పంచాయితీ కార్యదర్శి అనుమతులు ఇచ్చారు. అలాగే బాటసింగారం గ్రామంలో సింగరేణి కాలనీలో కూడా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎలాంటి నిర్మాణం లేని ఖాళీ స్థలంలో ఇంటి నెంబర్లు ఇచ్చి పన్నులు కట్టించారు. దీనిపై ఎంపీఓ విచారణ చేపట్టి డిపిఓకు ఫిర్యాదు చేశారు . ఎంపిఓ ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## శివం రోడ్డులో పికెల్ బాల్ స్టోర్ ప్రారంభం

### అంబర్ పేట స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్ ప్రారంభం



**అంబర్‌పేట్, జూలై 17(నిఘా న్యూస్):** విదేశాల్లో కొనెక్ట్ పికెల్ బాల్ క్రీడ మంచి ప్రాచుర్యం పొందిందని జిహెచ్ఎంసి అసిస్టెంట్ డైరెక్టర్ స్పోర్ట్స్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామచందర్ కొంగరి, మాధురి నీలంల ఆధ్వర్యంలో న్యూనల్లకుంట శివం రోడ్ పప్పాజీ దాబా పక్కన కొనెక్ట్ పికెల్ బాల్ నూతన స్టోర్ ను బుధవారం ప్రారంభించారు. అంతకుముందు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో కొనెక్ట్ పికోలెబాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్టోర్ ను, మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుఎస్ఏలో ఈ క్రీడకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఇప్పుడిప్పుడే భారతదేశంలో ఈ క్రీడ పుంజు కుంటుందని తెలిపారు. కొనెక్ట్ పికెల్ బాల్ స్టోర్ ను ప్రారంభించి నిర్వాహకును అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, కమిటీ సభ్యులు సద్గురు, ధనుంజయ గౌడ్, శంకర్ గౌడ్, అరవింద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రజనీకాంత్ గౌడ్, యాదగిరి గౌడ్, తెలంగాణ స్టేట్ కోచ్ చక్రపాణి, కొంగరి నరసింహులు ముదిరాజ్, కొంగరి శిశుపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com